అభివృద్ధిని చూసి ఆదరించండి..

- కులకచర్ల మండలంలోని పలుగ్రామాల్లో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం
- పాల్గొన్న జడ్పీ చైర్‌పర్సన్ సునీతామహేందర్‌రెడ్డి, పరిగి బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల మహేశ్‌రెడ్డి

ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడుతున్న జడ్పీచైర్‌పర్సన్ సునితామహేందర్‌రెడ్డి, చిత్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల మహేశ్‌రెడ్డి

కులకచర్ల, నవంబర్ 18 : ప్రజలకు సంక్షేమ పథకాలు నేరుగా అందించే బీఆర్ఎస్ పార్టీని ఆదరించి మరోసారి అవకాశం ఇచ్చి అభివృద్ధి చేసుకుందామని వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సునితామహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం కులకచర్ల మండల పరిధిలోని కులకచర్ల, చాపలగూడెం, తిర్మలాపూర్, లాలాసింగ్‌తండా, బండమీదితండా, ఇప్పాయిపల్లి, రాంపూర్, చెరువుముందలితండా(ఎ), కుస్మసముద్రం, చెరువుముందలితండా(కె), గోరిగడ్డతండా, అనంతసాగర్, పుట్టపహాడ్ గ్రామాల్లో బీఆర్ఎస్ కులకచర్ల మండల అధ్యక్షుడు సేరి రాంరెడ్డి అధ్యక్షతన పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నదన్నారు. కారుగుర్తుకు ఓటు వేసి మరోసారి పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసి నిరూపించిన బీఆర్ఎస్‌కు మరోసారి అవకాశం కల్పించాలని, పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

ఇప్పాయిపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

మరింత అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి

పరిగి ఎమ్మెల్యేగా మరోసారి గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు.

శనివారం కులకచర్ల మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో గ్రామా ల్లో సమస్యలు ఉండేవని నేడు గ్రామాల్లో మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పించిందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, మారుమూల తండాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

తనను మరోసారి భారీ మెజార్టీటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కులకచర్లలో జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషిచేస్తానని, గ్రామాల్లో మహిళా సంఘాలకు సొంత భవనాలను మంజూరు చేస్తామని తెలిపారు.

బీఆర్ఎస్ ప్రచారానికి బ్రహ్మరథం

కులకచర్ల మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన బీఆర్ఎస్ ప్రచారానికి మంచి స్పందన లభించింది. గ్రామాల్లో పెద్ద ఎత్తున బీఆర్ఎస్ అభ్యర్థికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ కులకచర్ల మండల అధ్యక్షుడు రాంరెడ్డి, జడ్పీటీసీ రాందాస్‌నాయక్, ఏఎంసీ చైర్మన్ హరికృష్ణ, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు పీరంపల్లి రాజు, మండల మాజీ అధ్యక్షుడు సారా శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రాజప్ప, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య, మండల కోఆప్షన్ సభ్యుడు జుబేర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సునంద బుగ్గన్న యాదవ్, ఉద్యమ కారుడు రామన్నమాదిగ, మహేశ్వరం రాములు, సత్యనారాయణ, రవినాయక్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు శంకర్‌నాయక్, నర్సింహులు, లక్ష్మయ్య, బాలయ్య, బిచ్చయ్య, అంజిలయ్య, ఇప్పాయిపల్లి ఎంపీటీసీ పద్మార ఘుగౌడ్, మాజీ ఎంపీటీసీ సంధ్యానంద్, వైస్ ఎంపీపీ రాజశేఖర్‌గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న ప్రతిమారెడ్డి

పరిగి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్‌రెడ్డి సతీమణి ప్రతిమారెడ్డి

మహ్మదాబాద్, నవంబర్ 18: మరోసారి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డిని గెలిపించుకుని పరిగి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్యే మహేశ్ రెడ్డి సతీమణి ప్రతిమారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే మళ్లీ తెలంగాణ అంధకారంలోకి వెళ్తుందన్నారు. పథకాలన్ని కనుమరుగవుతాయని, పని చేసే నాయకులకే పట్టం కట్టండని అన్నారు. కొప్పుల కుటుంబంతోనే పరిగి అభివృద్ధి చెందిందని ఎన్నో ఏండ్లుగా ప్రజల మధ్యలో ఉంటూ వారి అభ్యున్నతికి పాటుపడుతున్న మహేశ్‌రెడ్డిని మరోసారి భారీ మెజారిటితో గెలిపించుకుందామన్నారు. కారు గుర్తుకు ఓటేసి పరిగిలో గులాబీ జెండాను ఎగరవేయాలి అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మాధవి, జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, మాజీ ఎంపీపీ అలివేలు అనురాధ, మాజీ జడ్పీటీసీ లక్ష్మమ్మ, సర్పంచులు పార్వతమ్మ, గీతాపాండు, వెంకట్‌రాంరెడ్డి, అంజిలయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భిక్షపతి, పెంట్యానాయక్, పీఏసీఎస్ డైరెక్టర్లు అశోక్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, పరిగి నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకురాలు లక్ష్మి, నాయకులు గోపాల్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, రాజేశ్వర్, అశోక్‌రెడ్డి, రాజుగౌడ్, ముక్బుల్, సాబేర్, తిర్మల్‌రెడ్డి, ఆంజనేయులుగౌడ్, బాలవర్ధన్‌రెడ్డి, రాజు, కేశవులు, రంగయ్య, కావటి సత్యయ్య, నరేశ్, నర్సింహులు, తిర్మలేష్, సత్యయ్యగౌడ్, శేక్‌పల్లి మాజీ సర్పంచు చంపాబాయి, నంచర్ల మాజీ ఎంపీటీసీ సువర్ణ, ఆయా గ్రామాల కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

పూడూరు, నవంబర్ 18: బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల మహేశ్‌రెడ్డి సోదరి అర్చనరెడ్డి ప్రచారం జోరుగా సాగిస్తున్నారు. శనివారం పూడూరు మండలం కండ్లపల్లి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి మహిళలకు బొట్టు పెట్టి కారుగుర్తుకు ఓటేయాలని కోరారు. వీరితో పాటు సర్పంచ్ యాదమ్మ, నాయకులు బాలయ్య, మహబూబ్‌అలీ, సదానందంగౌడ్, కె.ప్రవీణ్, నరేశ్‌గౌడ్, అనిల్‌గౌడ్ ఉన్నారు.

అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయం

పరిగి, నవంబర్ 18 : సీఎం కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ కొనసాగాలంటే మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించాలని పరిగి జడ్పీటీసీ బి.హరిప్రియ, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎ.సురేందర్, నాయకులు బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి కోరారు. శనివారం పరిగి మండలం చిగురాల్‌పల్లి, నర్సయ్యగూడ, చిట్యాల్ గ్రామాల్లో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో మరోసారి బీఆర్ఎస్‌ను అధికారంలోకి వచ్చేలా ప్రజలందరూ తమ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటయ్య, ఎంపీటీసీ ఉమాదేవి, నాయకులు మధుసూదన్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ హన్మంత్‌రెడ్డి పాల్గొన్నారు.

మహేశ్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

దోమ, నవంబర్ 18 : కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ పరిగి నియోజకవర్గ అభ్యర్థి కొప్పుల మహేశ్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని దోమ మండల వైస్ ఎంపీపీ మల్లేశం అన్నారు. శనివారం దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా వైస్ ఎంపీపీ మల్లేశం గ్రామ నాయకులతో కలిసి గడపగడపకూ తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ కారుగుర్తుకు ఓటు వేసి మహేశ్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. మండల పరిధిలోని కిష్టాపూర్, బుద్లాపూర్ గ్రామాల్లో తెలంగాణ ఉద్యమ నాయకుడు నర్సింహులు యువ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీకాంత్‌రావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు సంపల్లి మలేశం, బుద్లాపూర్, దిర్సంపల్లి యువ నాయకులు పాండు, హన్మంతు, జయప్ప, దస్తయ్య, లక్ష్మణ్, అంజిలయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరాలంటూ ఒత్తిడి..

శిలాఫలకాలను ధ్వంసం చేసిన కాంగ్రెస్ నాయకులు

మహ్మదాబాద్, నవంబర్ 18: బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరాలంటూ ఓ వ్యక్తిని ఒత్తిడి చేసిన కాంగ్రెస్ నాయకులు శిలాఫలకాలను కూల్చేశారు. ఎస్ఐ సురేశ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని చౌదర్‌పల్లిలో గండుగోనిపల్లి తిర్మలయ్యకు శుక్రవారం 11.30 నిమిషాలకు గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేశారు. ఫోన్ ఎత్తక పోవడంతో అదే గ్రామానికి చెందిన ఏసరి యాదయ్య, సుంకిరెడ్డి సతీష్‌రెడ్డి, కావలి ఆనంద్, షావకు కృష్ణయ్య, సారా రాములు 12 గంటలకు అందరూ కలిసి వచ్చి బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరాలంటూ కోరారు. కాంగ్రెస్‌లో చేరితే రూ.5 లక్షలు ఇస్తామని బెదిరించి పరిగి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి ప్రారంభించిన శిలాఫలకాలను ధ్వంసం చేశారు. శనివారం మహ్మదాబాద్ పోలీస్‌స్టేషన్‌లో గండుగోనిపల్లి తిర్మలయ్య తనకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని శిలాఫలకాన్ని కూల్చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు తెలిపారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే.. తండాల అభివృద్ధి ఆగమే

బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డి

ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కొడంగల్, నవంబర్ 18: కాంగ్రెస్‌కు ఓటేస్తే తండాల అభివృద్ధి నిలిచిపోయి, గిరిజనుల మనుగడ ఆగం కావడం ఖామయని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం బొంరాస్‌పేట మండలంలోని చిల్‌ముల్ మైల్వార్, సత్తర్‌కుంట తండా, ముచ్చుకుంటతండా, చెట్టుపల్లితండాల్లో ఎమ్మెల్యే పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ 60 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు తండాల పరిస్థితి ఏవిధంగా ఉండేది, సీఎం కేసీఆర్ వచ్చిన తరువాత 9 సంవత్సరాల్లో తండాలు ఏవిధంగా అభివృద్ధి చెందాయో గిరిజనులు ఆలోచించాలన్నారు. గతంలో తండాలు అభివృద్ధికి ఆమడదూరంలో ఉండి, తండాలకు ఆదరణ కరువై అభివృద్ధిలో వెనుకబడి ఉన్నాయన్నారు. తాగునీటికి గిరిజనులు ఖాళీ బిందెలను పట్టుకొని దూర ప్రాంతాల్లోని పొలాల్లో క్యూలైన్ కట్టాల్సిన పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. 2018 తరువాతే తండాలు అభివృద్ధికి నాంది ఏర్పడిందన్నారు. 500 జనాభా ఉన్న ప్రతీ తండాను గ్రామ పంచాయతీలుగా ప్రకటించి గిరిజనులకు రాజ్యాధికారాన్ని కట్టబెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. మా తండా, మా అభివృద్ధి అన్నట్లుగా గిరిజనులు తండాలను అభివృద్ధి పథకంలో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీలుగా ఏర్పడిన తండాలకు పెద్ద మొత్తంలో నిధులను మంజూరు చేసి, అభివృద్ధికి బీఆర్ఎస్ శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. నేడు తండాల్లోని ప్రతి వీధిలోనూ సీసీ రోడ్లు, కనుమరుగైన చెత్తకుప్పలతో స్వచ్ఛత వాతావరణం నెలకొన్నట్లు తెలిపారు. సంక్షేమంతో పాటు అభివృద్ధికి తోడ్పడుతున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని మళ్లీ సాధించుకుందామని, కాంగ్రెస్ వస్తే కష్టాలు తప్పవని సూచించారు. అనంతరం తండా వాసులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో దుద్యాల ఎన్నికల ఇన్‌చార్జి లింగంపల్లి కిషన్‌రెడ్డి, జడ్పీటీసీ అరుణాదేశు, పీఏసీఎస్ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ దుద్యాల మండల అధ్యక్షుడు చాంద్‌పాషాతో పాటు బీఆర్ఎస్ నాయకులు కోట్ల యాదగిరి, మహేందర్‌రెడ్డి, టీటీ రామునాయక్, బాబర్ పాల్గొన్నారు.